జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
మంగళవారం 28 అక్టోబర్ 2025 పేజీలు : 14





2 లో..

పారదర్శకంగా మందు దుకాణాల ఎంపిక లక్కీడ్రా

### ధాన్యం సేకరణలో నిర్లక్ష్యం
# వహిస్తే కఠిన చర్యలు తప్పవు

- రైతులు ధాన్యాన్ని పూర్తిగా ఆరబెట్టుకుని, నాణ్యత ప్రమాణాలతో కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలి
- దాన్యం కొన్న వెంటనే మిల్లులకు పంపించాలి
- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





**నల్గొండ అక్టోబర్ 27(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

ఈ వానా కాలం ధాన్యం సేకరణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరించారు. సోమవారం ఆమె నల్గొండ జిల్లా, కనగల్ మండలం, పగిడిమర్రి లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఇటీవల కురిసిన వర్షానికి ధాన్యం తడవడం పట్ల ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఏపిఎం, సెంటర్ ఇన్చార్జి లకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. వర్షాలను దృష్టిలో ఉంచుకొని ధాన్యం తడవకుండా...మిగతా 2లో

## జిల్లా కలెక్టర్ హనుమంతరావుకు బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక అందజేత

**వలిగొండ అక్టోబర్ 27(ప్రజాజ్యోతి ప్రతినిధి)**

మండలంలోని వెంకటాపురంలో గల శ్రీమత్యగిరి లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ఈ నెల 31 నుండి నవంబర్ 5 వరకు కొనసాగనున్న వార్షిక బ్రహ్మోత్సవాలకు జిల్లా కలెక్టర్ హనుమంత రావు, అదనపు కలెక్టర్ వీరారెడ్డి లను హాజరు కావాలని ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి, కార్యనిర్వాహణ అధికారి మోహన బాబు సోమవారం కలక్టర్ కార్యాలయంలో వారిని వేదపండితులచే ఆశీర్వదించి శాలువాతో, పూలమాలతో సన్మానించి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### జిల్లాలో 85 శాతం ధాన్యం
# కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

- 41వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ
- రైతులకు 16 కోట్ల రూపాయలు చెల్లించాం
- మొంథా తుఫాన్ దృష్ట్యా రైతులు వరి కోతలు ఆపాలి
- వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి వెల్లడి

6 లో..





2 లో..

## పోలీస్ అమర వీరుల వారోత్సవాల సందర్భంగా కొవ్వొత్తుల ర్యాలీ

# ధాన్యం సేకరణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు

(మొదటి పేజీ తరువాయి)

జాగ్రత్తలు తీసుకోవాలని పదేపదే హెచ్చరించినప్పటికీ నిర్లక్ష్యం వహించినందుకుగాను పై చర్యలు తీసుకున్నారు. దాన్యం సేకరణలో ఎవరు నిర్లక్ష్యం వహించినా సహించేది లేదని హెచ్చరించారు. పగిడిమర్రిలో ఐకెపి ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం సరైన స్థలంలో లేనందున తక్షణమే ఇతర ప్రదేశానికి మార్చాలని, ఇందుకుగాను అనువైన ప్రభుత్వ స్థలాన్ని చూడాలని తహసిల్దార్ పద్మను ఆదేశించారు. కొనుగోలు కేంద్రం నిర్వాహకులు ప్రతిరోజు ధాన్యం తేమశాతాన్ని పరీక్షించాలన్నారు. ధాన్యాన్ని కొని తూకం వేసిన తర్వాత జాప్యం చేయకుండా వెంటనే లారీలలో లోడ్ చేసి మిల్లులకు పంపించాలన్నారు. జాప్యం చేస్తే అటు రైతుకు, ఇటు మిల్లర్లకు ఇబ్బంది కలుగుతుందన్నారు. మిల్లర్లు కూడా మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే అన్లోడ్ చేసుకోవాలని చెప్పారు. రైతులు తాలు,తరుగు లేకుండా సరైన తేమశాతంతో పూర్తి నాణ్యత ప్రమాణాలతో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. మొంత తుఫాన్ కారణంగా రానున్న రెండు, మూడు రోజులు వర్షాలు వచ్చే సూచన ఉన్నందున కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యం తడవకుండా టార్పాలిన్లు కప్పి ఉంచాలని ,ఎండ వచ్చినప్పుడు మాత్రమే ధాన్యాన్ని ఆరబెట్టుకోవాలని, సరైన తేమ, నాణ్యత ప్రమాణాలతో ఉంటే వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని కొనుగోలు కేంద్రం నిర్వాహకులను ఆదేశించారు. డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, డిఎస్ఓ వెంకటేశం, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ గోపికృష్ణ, తహసిల్దార్ పద్మ, ఎంపీడీవో, ఏపిఎం, తదితరులు ఉన్నారు.

# పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా కొవ్వొత్తుల ర్యాలీ

**అనంతగిరి, అక్టోబర్ 27 (ప్రజాజ్యోతి)**

పోలీసు అమరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా ఎస్సై నవీన్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో ఎన్టీఆర్ చౌరస్తా వరకు రాత్రి క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. పోలీసు అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు పాల్గొని, పోలీసు అమరవీరుల చిత్ర పటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈసందర్భంగా ఎస్సై నవీన్ కుమార్ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసులు ప్రాణాలకు తెగించి ఎన్నో త్యాగాలు చేస్తూ వారు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు.ప్రజలకు సంక్షేమ పథకాలు నిర్విరామంగా కొనసాగడానికి శాంతిభద్రతలు చాలా ముఖ్యమని శాంతి భద్రతల విషయంలో 24 గంటలు విధులు నిర్వహిస్తూ వారి జీవితాలను ప్రజలకు అంకితం చేస్తున్నారని అన్నారు.పోలీసు పాత్ర సమాజానికి చాలా ముఖ్యమని ప్రతి క్షణం ప్రజల అవసరాల గురించి నిరంతరం పని చేస్తున్నారని తెలిపారు.ప్రజల ధన,మాన రక్షణ గురించి నిరంతరం పని చేస్తున్న పోలీసులను ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకోవాలని తెలిపారు.పోలీసులు లేని సమాజాన్ని ఊహించలేమని,పోలీసుల క్రమశిక్షణ భారతదేశ రక్షణ ప్రజాస్వామ్య విలువలు కాపాడడంలో ఎనలేని కృషి చేస్తున్నారని తెలిపారు.పోలీసు అమరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని,ప్రజావసరాల కోసం,సంరక్షణ కోసం ఏర్పడ్డ వ్యవస్థ పోలీస్ వ్యవస్థ అన్నారు.శాంతిభద్రతల పరిరక్షణ తో పాటు దేశ అంతర్గత భద్రత ప్రజల రక్షణ, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ ఇలా ప్రతి సందర్భాల్లోనూ పోలీస్ వ్యవస్థ చాలా కీలకంగా పని చేస్తుందన్నారు.శాంతిభద్రతలు సక్రమంగా ఉంటే మారుమూల గ్రామాలకు కూడా అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. అక్టోబర్ 21 నుంచి 31 వరకు జాతీయ ఐక్యత కోసం ప్రజలకు పోలీసులు మరింత చేరువయ్యేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,పెద్దలు,యువకులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా మందు దుకాణాల ఎంపిక లక్కీడ్రా

## ఒక్కో షాపుకు లక్కీ డ్రా ను తీసి దుకాణదారులను ఎంపిక

## జిల్లాలోని మొత్తం 154 మద్యం దుకాణాలకు 4906 దరఖాస్తులు

## రాష్ట్ర వ్యాప్తంగా మద్యం దుకాణాల దరఖాస్తుల లో జి హెచ్ ఎం సి తర్వాత నల్గొండ జిల్లా రెండవ స్థానం







## ప్రభుత్వానికి దరఖాస్తుల ఫీజు రూపేనా 147 కోట్ల 18 లక్షల రూపాయల ఆదాయం

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ అక్టోబర్ 27(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

నల్గొండ జిల్లాలో మద్యం దుకాణాల ఎంపిక కార్యక్రమాన్ని లక్కీ డ్రా ద్వారా పారదర్శకంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. సోమవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని లక్ష్మీ గార్డెన్స్ లో 2025 -27 సంవత్సరానికి సంబంధించి జిల్లాలోని(154) మద్యం దుకాణాలకు వచ్చిన(4906) దరఖాస్తుల నుండి లక్కీ డ్రా ద్వారా ఎంపిక కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఒక్కో షాపుకు లక్కీ డ్రా ను తీసి దుకాణదారులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మొత్తం 154 మద్యం దుకాణాలకు 4906 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ప్రభుత్వానికి దరఖాస్తుల ఫీజు రూపేనా 147 కోట్ల 18 లక్షల రూపాయల ఆదాయం వచ్చిందని వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా మద్యం దుకాణాల దరఖాస్తుల లో జి హెచ్ ఎం సి తర్వాత నల్గొండ జిల్లా రెండవ స్థానాన్ని పొందిందని అన్నారు. మద్యం దుకాణాల ఎంపిక ప్రక్రియ కార్యక్రమం మొత్తాన్ని వీడియోగ్రఫీ ద్వారా రికార్డు చేయడం జరిగిందని,మద్యం దుకాణాలకు ఎంపికైన వారు సంవత్సరం లైసెన్స్ ఫీజులో 1/6 వ వంతు ఈనెల 28 లోగా చెల్లించాలని చెప్పారు. మద్యం దుకాణాల ఎంపిక కార్యక్రమాన్ని పూర్తి చేసిన అనంతరం నివేదికను ప్రభుత్వానికి పంపడాం జరుగుతుందని ఆమె వెల్లడించారు. కాగా గౌడ సామాజిక వర్గానికి (34 )మద్యం దుకాణాలు, ఎస్సీలకు (14 )ఎస్టీలకు (4) దుకాణాలను కేటాయించడం జరిగిందని ఎక్సయిజ్ సూపరింటిండెంట్ సంతోష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, ఎక్సైజ్ అధికారులు, హాజరయ్యారు.

# అన్నదానం.. పుణ్యకార్యం..

**అనంతగిరి, అక్టోబర్ 27 (ప్రజాజ్యోతి)**

మండల కేంద్రంలో తెలంగాణా శబరిమల గా పేరుగాంచిన అనంతగిరి శ్రీ అయ్యప్ప సన్నిధిలో అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి సూచనలతో దీక్షా ధారణ స్వాములకు నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణ సోమవారం ఇరవైఒకటవ (21) రోజు



సుమారుగా 525 మందికి పైగా స్వాములు భిక్ష స్వీకరించినారు. ఈ కార్యక్రమం లో కొండపల్లి వాసు గురుస్వామీ,పందిరి వీరయ్య యరసాని మన్మధ కుమార్,యరసాని రవి,కొండపల్లి వేణుగోపాల్ రావు, కక్కిరేణి ప్రభాకర్, గాదం శ్రీను,తోకల మహేష్, ఐ, వెంకటేశ్వర్లు, పి. నరసింహారావు తదితరులు పాల్గొన్నారు

# 80 గ్రాముల గంజాయితో పట్టుబడ్డ వ్యక్తి

**భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 27 (ప్రజాజ్యోతి)**

గంజాయితో పట్టుబడ్డ వ్యక్తిని సోమవారం రోజున పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎస్ఐ కె.భాస్కర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ముక్తాపూర్ గ్రామానికి చెందిన మునుకుంట్ల శివకుమార్, రామవత్ భాను ప్రకాష్ తో కలిసి ఆదివారం రోజున బీదర్ లోని తన స్నేహితుడైన సికిందర్ వద్దకు రైల్ లో వెళ్ళి, అతని వద్ద 80 గ్రాముల గంజాయి తీసుకొని రాత్రి సమయంలో వెంటనే తిరిగి రైల్లో భువనగిరి వచ్చి, అక్కడి నుండి తన ఆక్టివ బైక్ పై తన సొంత గ్రామానికి వచ్చారు. సోమవారం ఉదయం సమయంలో గంజాయిని తాగడానికి మునుకుంట్ల శివకుమార్ అను వ్యక్తి ఆక్టివ సీట్ కింద డిక్కి లో పెట్టుకొని వెళ్తున్నాడు అనే నమ్మదగిన సమాచారం మేరకు పోలీసులు వాహనం తనకి చేసి మునుకుంట్ల శివకుమార్ ను పట్టుబడి చేసి, కేసు నమోదు చేసి, ధర్యాప్తు చేయడం జరుగుతుందని తెలిపారు.



# సి సి ఐ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని.



నాగారం అక్టోబర్ 27 ప్రజా జ్యోతి.

కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పత్తి కొనుగోలు కేంద్రాలని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్ పర్సన్ ఎల్సోజు చామంతి నరేష్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని ఈటూర్ ఆవాసం ప్రగతి నగర్ సిద్ధి ఫైబర్ శ్రీనివాస జిన్నింగ్ వెల్లులలో సిసిఐ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించి ప్రభుత్వం అందించే 8110 రూపాయల మద్దతు ధర పొందాలని సూచించారు. రైతులు 8 తేమ శాతం ఉండే విధంగా జాగ్రత్త తీసుకోవాలని అన్నారు. పత్తి అమ్మే రైతులు ముందుగానే కిసాన్ యాప్ లో స్లాట్ బుక్ చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సెక్రటరీ సురేష్ తహసిల్దార్ హరి కిషోర్ శర్మ సీసీఐ అధికారి గిరీష్ ఏవో కృష్ణకాంత్ పిఎసిఎస్ చైర్మన్ పాలేపు చంద్రశేఖర్ మండల పార్టీ అధ్యక్షులు తోడుసు లింగయ్య మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నాయకులు కన్నెబోయిన వెంకట బిక్షం జిమ్మిలాల్ అంబేద్కర్ మిల్లు యాజమాన్యం లక్ష్మీనారాయణ జహంగీర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం.

నాగారం అక్టోబర్ 27 ప్రజా జ్యోతి.

నాగారం మండల కేంద్రం తో పాటు మండల పరిధిలోని వర్ధమానుకోట శాంతి నగర్ గ్రామాలలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎల్సోజు చామంతి నరేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించి మద్దతు ధర పొందాలని సూచించారు. సెంటర్ల వద్ద నిర్వాహకులు కనీస వసతులు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం పొన్నం వెంకన్న నాయకులు ఆకుల బుచ్చిబాబు, ఇంద్రసేనారెడ్డి ఎలమకంటి సోమయ్య బండ గొర్ల జనార్ధన్ కన్నెబోయిన వెంకట భిక్షం కండె అంజయ్య సైదులు వలి జాని హుస్సేన్ నిర్వాహకులు



పాల్వాయి సైదమ్మ కడియం విజయలక్ష్మి మేడి సరిత వడ్డే రేణుక మల్లెపాక సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కర్నూల్ బస్సు ప్రమాదంలో మృతి చెందిన మహేశ్వరం అనూష రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి కోమటిరెడ్డి

గుండాల అక్టోబర్ 27 (ప్రజా జ్యోతి):

గుండాల మండల కేంద్రంలోని వస్తున్నరు గ్రామంలో కర్నూలు జిల్లాలో బస్సు దగ్ధమైన ఘటనలో సజీవ దహనమైన మహేశ్వరం అనూష రెడ్డి మృతదేహానికి సినీఫోటోగ్రాఫ్ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని ఇచ్చారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈరసరపు యాదగిరి గౌడ్, అండెం సంజీవరెడ్డి, ఏలూరి రామిరెడ్డి, లింగాల బిక్షం తదితరులు పాల్గొన్నారు.



# దేవాలయం అభివృద్ధికి కృషి చేస్తాం

హాలియా,అక్టోబర్27(ప్రజా జ్యోతి)



శ్రీ స్వయంభు సోమేశ్వర స్వామి ఆలయం అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన రిక్కల కొండారెడ్డి అన్నారు.సోమవారం దేవాలయ నూతన పాలకమండలి సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.రెండవ సారి చైర్మన్ గా రిక్కల కొండారెడ్డి ధర్మకర్తలు గా ఎడవల్లి సునీత, చిన్నబోయిన శ్రీనివాస్,దుండిగల నరసింహ,కొండోజు సైదాచారి, జానపాటి వెంకన్న యాదవ్, రమావత్ పాండు నాయక్,లు ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ కొండారెడ్డి మాట్లాడుతూ ప్రాచీన కాలం నాటి స్వయంభు సోమేశ్వర దేవాలయం (పేరూరు) అభివృద్ధికి ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి రూ.కోటి 20 లక్షల రూపాయలు మంజూరు చేశారని తెలిపారు.దేవాలయ అభివృద్ధికి పాలకమండలి సభ్యులు అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు.కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి,మాజీ మార్కెట్ చైర్మన్ కాకునూరి నారాయణ గౌడ్,ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ సంతోష్ రెడ్డి,దేవాలయ కార్య నిర్వహణ అధికారి బి.జ్యోతి, ఆలయ అర్చకులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బాకీ కార్డుల పంపిణీ

## బిఆర్ఎస్ పార్టీ వినూత్న నిరసన

తుంగతుర్తి, అక్టోబర్ 27, (ప్రజా జ్యోతి):




ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీలతోపాటు 420 హామీలు నెరవేరుస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన అనంతరం రాష్ట్ర ప్రజలను కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా మోసం చేసిందని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాడికొండ సీతయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ బాకీ కార్డులను వినూత్నంగా నిరసన తెలియజేస్తూ ప్రజలకు పంపిణీ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం కోసం ఆరు గ్యారెంటీలు, అభయహస్తం కార్డులు ప్రజలకిచ్చి అధికారంలోకి వచ్చి రెండు సంహాత్సరాలు పూర్తి కావస్తున్న ఏఒక్క గ్యారంటీ పూర్తి చేయకుండా ప్రజలను. రైతులను మోసం చేసిందని విమర్శించారు. ఈ వినూత్న నిరసనకు ప్రజల నుండి పెద్ద ఎత్తున స్పందన లభించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తునికి సాయిలు,గోపగాని రమేష్, గునిగంటి యాదగిరి, కోరుకొప్పుల వెంకన్న,గడ్డం సోమేశ్,షేక్ జూనీ,కేతావత్ శంకర్ నాయక్,అకారపు భాస్కర్, చల్ల రమేష్, గోపాగాని వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపయోగంగా ఉన్న సబ్ మార్కెట్ అందుబాటులోకి తేవాలి

## - శిథిలావస్థకు చేరిన భవనం

గుండాల అక్టోబర్ 27 (ప్రజా జ్యోతి) :

గుండాల మండలం కేంద్రంలో నిరుపయోగంగా ఉన్న సబ్ మార్కెట్ యార్డ్ ని ఉపయోగంలోకి తీసుకురావాలని బిజెపి పార్టీ మండల



అధ్యక్షులు పింగళి విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ రైతుల ప్రయోజనార్థం నిర్మించిన వ్యవసాయ సాబ్ మార్కెట్ యార్డ్ నిరుపయోగంగా మారింది. యార్డు నిర్వహణ లోపంతో అధ్వాన స్థితికి చేరుకుంది. రూ. లక్షల నిధులతో ఏర్పాటు చేసిన వ్యవసాయ మార్కెట్ యార్డు నిర్వహణపై సంబంధిత అధికారులు,పాలకులు దృష్టి సారించకపోవడంతో రైతులకు శాపంగా మారింది. ఈ నిర్మాణాలు పూర్తయి దశాబ్దాలు దాటుతున్నా లావాదేవీలు నిర్వహించడంలేదు. మార్కెట్ యార్డులోని నిర్మాణాలు కూలే దశకు చేరుకున్నాయని అన్నారు దీంతో సబ్ మార్కెట్ యార్డు ఆవరణమంతా కంపచెట్లతో అల్లుకుపోయి చిట్టడవిని తలపిస్తుంది ఆకతాయిలకు అసాంఘిక కార్యకలాపాలకు ఆవాసమయింది. ఇప్పటికైనా అధికారులు ప్రభుత్వం స్పందించి సబ్ మార్కెట్ యార్డు కు మరమ్మత్తులు చేపట్టి రైతులకు ఉపయోగపడేలా చేయాలని బిజెపి మండల శాఖ ద్వారా ధర్నా నిర్వహించారు ఈ కార్యక్రమంల జిల్లా కౌన్సిలింగ్ నెంబర్ చెడే నాగయ్య బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి మచ్చ వివాకర్ రెడ్డి మండల వైస్ ప్రెసిడెంట్ వెంపటి సురేష్ మండల ప్రధాన కార్యదర్శి కప్పరి నాగిరెడ్డి బిజెపి సీనియర్ నాయకులు యమగాని బాలయ్య ఆవుల సాయి తేజ ఎర్రగుళ్ల నరసింహా తదితరులు పాల్గొన్నారు.



# ఉర్సు ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**భువనగిరి,అక్టోబర్ 27 (ప్రజాజ్యోతి)**

భువనగిరి పట్టణం లో నవంబర్ 2వ తేదీ నుండి జరిగే ఉర్సు ఉత్సవాలకు,అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలనీ అధికారులను,ఆదేశించిన ఎమ్మెల్యే, కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మరియు మాజీ మున్సిపల్,చైర్మన్ పోతంశెట్టి వెంకటేష్వర్లు మైనారిటీ నాయకులతో





కలిసి సోమవారం జమాలే,బహార్ దర్గా లో నిర్వహించే ఉర్సు ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా మైనారిటీ,నాయకులు మాట్లాడుతూ దర్గా లో ని బావిలో బ్లీచింగ్ పౌడర్ వేసి నీటిని శుద్ధి చేయాలనీ అన్నారు.అదే విధంగా శానిటేషన్ పనులు నిర్వహించాలని వీధి దీపాలు, మరియు,ఎల్ ఈ డి లైట్ లు వేయాలని కోరారు.అలాగే పట్టణం లోని ఎక్కడెక్కడ ఉర్సు ఉత్సవాలు జరుగు తాయో భక్తులకు,ఇబ్బంది కలగకుండా అన్ని రకాల సదుపాయాలు కల్పించాలని కోరారు.పూర్తి చేయాలనీ కమిషనర్ ని చైర్మన్ ని కోరారు.సానుకూలంగా స్పందించిన,అధికారులు ఎమ్మెల్యే ఆదేశానుసారం పట్టణం లో వివిధ దర్గాల వద్ద నిర్వహించే ఉర్సు ఉత్సవాలకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండీ షరీఫ్ ఎండీ మజహర్ఎండీ ఆబెద్ అలీ ఎండీ లయీక్ అహ్మద్ ఎండీ,ఏజాస్ ఎండీ రహీం మజీద్,ఎండీ సిరాజ్,ఎండీ అఫ్రోజ్,తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై పోలీసుల దాడి.... 12 మంది అరెస్ట్



**మునగాల అక్టోబర్ 27 (ప్రజా జ్యోతి):**

మునగాల మండలం నరసింహుల గూడెం గ్రామ శివారులో సోమవారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో ప్రభుత్వానిషేదితమైన బాహార్ అనే పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో పేకాట స్థావరంపై మునగాల ఎస్సై బి ప్రవీణ్ కుమార్ తన సిబ్బందితో తనిఖీ చేయగా 12 మంది పేకాట ఆడుతున్న వారిని అరెస్టు చేశారు. పేకాట ఆడుతూ పట్టుబడిన వారిని పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి వారిపై కేసు నమోదు చేసి మళ్లీ ఇలాంటి చెత్త వ్యతిరేకమైన ఆటలు ఆడకుండా మునగాల తాసిల్దార్ దగ్గర ఐదు లక్షల సొంత పూచీకత్తుతో బైండోవర్ చేయడం జరిగిందని ఆయన అన్నారు. మునగాల మండల పరిధిలో ఎవరైనా చట్టం నిషేధించబడిన బాహార్ అనే పేకాట ఆడినచో అట్టివారిపై కఠిన చర్యలు తీసుకోబడునని అన్నారు.

# పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి - సిఐటియు డిమాండ్

**భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 27 (ప్రజాజ్యోతి)**



ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు వంట చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు మంచాల మధు అన్నారు. సోమవారం రోజున సిఐటియు ఆధ్వర్యంలో ఎంఈఓ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సొంత చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు గత కొన్ని నెలలుగా బిల్లులు రాక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికే వేల రూపాయలను అప్పులు తెచ్చి విద్యార్థులకు వంట చేస్తున్నారు. అదేవిధంగా కనీస వేతనం 18 వేల రూపాయలను ఇవ్వాలని ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యాలను కూడా కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కన్వీనర్ వడ్డేపల్లి యాదగిరి, నాయకులు బుగ్గ లక్ష్మయ్య, అంజమ్మ, సాలమ్మ, కవిత, భూలక్ష్మి, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి

**భువనగిరి,అక్టోబర్ 27**

(ప్రజాజ్యోతి)పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాలను పురస్కరించుకొని, పట్టణం లోని శ్రీ నవభారత్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో పోలీసుల అమరవీరుల, సంస్కరణ దినోత్సవంనిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొని అమరవీరులైన పోలీస్ లకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న పట్టణ ఇన్స్పెక్టర్ రమేష్ మాట్లాడుతూ,పోలీసులు విధి నిర్వహణలో,చనిపోవడం చాలా బాధాకరమని అన్నారు. పోలీస్ అంటే ప్రజలకు రక్షణ కల్పించడమే తమ బాధ్యత గ భావించి తమ భార్య పిల్లలను కుటుంబ సభ్యులను విడిచిపెట్టి ప్రజలకు రక్షణ కల్పిస్తారని అన్నారు.అదే విధంగా ఎటువంటి పండగలు వచ్చిన,సెలవులపై వెళ్లకుండా ప్రజలకు ఎల్లప్పుడూ రక్షణగా ఉంటూ వారి ని సంరక్షించడం తమ బాధ్యత అని అన్నారు.ముఖ్యంగా డ్యూటీ లో పోలీస్ అమరులవడం అనేది వారి కుటుంబ సభ్యులకు తీరని శోకమని అన్నారు.చనిపోయిన పోలీస్ కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నాని అన్నారు.ప్రతి ఒక్కరు పోలీస్ పట్ల నమ్మకం పెంచుకోవాలని కేవలం పోలీస్ పని ప్రజలకు రక్షణ కల్పించి శాంతి భద్రతలు కాపాడడమే అని అన్నారు.ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ చిక్క ప్రభాకర్ గౌడ్, విద్యార్థులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నైపుణ్యతను పెంపొందించేందుకే శిక్షణ కార్యక్రమం

సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 27(ప్రజాజ్యోతి):నైపుణ్యతను పెంపొందించేందుకే దివ్యాంగులకు విద్య బోధించుటకు శిక్షకులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు కాసరబాద అపూర్వ బదిరుల పాఠశాల కరస్పాండెంట్ మదనాచారి అన్నారు.నైపుణ్యత పెంపొందించడంలో భాగంగా దివ్యాంగులకు విద్యా బోధించుటకు శిక్షకులకు శిక్షణ కార్యక్రమం ఈనెల 24, 25, 26న నిర్వహించినట్లు సోమవారం తెలిపారు.జిల్లా కేంద్రంలోని కాసర్ బాద్ రోడ్ లోని అపూర్వ పాఠశాలలో స్పెషల్ ఎడ్యుకేషన్ లో భాగంగా ఏడు సంవత్సరాలోపు సిఆర్ఈ 100 పాయింట్లు సాధించుట కోసము వివిధ జిల్లాల నుంచి వచ్చిన ప్రత్యేక ఉపాధ్యాయులు,ఐఇఆర్పిలు,ప్రత్యేక శిక్షకులు,స్పెషల్ ఎడ్యుకేటర్లకు శిక్షణ నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక శిక్షణ పొందిన వారు పాల్గొన్నారు.రోజుకి 6 పాయింట్లు చొప్పున మూడు రోజులకు గాను18 పాయింట్లు ఇచ్చినట్లు పేర్కొన్నారు.




# తాత్కాలికంగా అప్రోచ్ రోడ్డు... రాకపోకలకు ఇబ్బంది పడుతున్న ప్రజలు

## సిపిఎం పార్టీ జిల్లాకమిటీసభ్యులు బచ్చలకూర స్వరాజ్యం

**మునగాల అక్టోబర్ 27 (ప్రజా జ్యోతి)**

మునగాల మండలం నేలమర్రి మాధవరం గ్రామాల మధ్యలో ఏర్పాటు చేస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులు చేస్తున్న కాంట్రాక్టర్ జాప్యం వలన వాహనదారులు, ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వెంటనే బ్రిడ్జి నిర్మాణం పూర్తిచేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం డిమాండ్ చేశారు. సోమవారం నేలమర్రి మాధవరం గ్రామాల మధ్య ఏర్పాటు చేస్తున్నా బ్రిడ్జి





నిర్మాణం పనులు జరుగుతున్నందువలన పక్కన ఏర్పాటు చేసిన తాత్కాలిక అప్రోచ్ రోడ్డు సక్రమంగా లేకపోవడం మరమతులు సరిగా చేయకపోవడం వలన వాహనాలు దిగబడుతున్నాయని బైకులు స్లిప్ అయ్యి కిందపడి దెబ్బలు తలుగుతున్నాయని అన్నారు. ప్రభుత్వ అధికారుల వెంటనే స్పందించి కాంట్రాక్టర్ స్పందించి అప్రోచ్ రోడ్డును సరి అయిన విధంగా చూడాలని, బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి అయ్యేవరకు వాహనదారులకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తాత్కాలిక అప్రోచ్ రోడ్డుకు గుణలు ఏర్పాటు చేసి నీళ్ల వరద పోయే విధంగా చూడాలని ప్రజలకు అసౌకర్యం లేకుండా చూడాలని కోరారు.

# దేవరకొండ పోలీస్ స్టేషన్ 125 ఏళ్ల వేడుకలు - విద్యార్థులకు ఓపెన్ హౌస్

**పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా కార్యక్రమం ఏర్పాటు.**




**దేవరకొండ, అక్టోబర్ 27(ప్రజా జ్యోతి )**

దేవరకొండ పోలీస్ స్టేషన్ 125 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని సోమవారం పాఠశాల విద్యార్థులకు ప్రత్యేకంగా ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఎస్పీ మౌనిక హాజరయ్యారు. ఓపెన్ హౌస్ సందర్భంగా పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులకు పోలీస్ స్టేషన్ పనితీరు, వివిధ విభాగాలు, ఆయుధాలు, సాంకేతిక పరికరాల గురించి వివరించారు. విద్యార్థులకు పోలీస్ స్టేషన్లోని రిసెప్షన్, లాకప్, రికార్డు రూమ్, ఆయుధాగారం వంటి ముఖ్యమైన విభాగాలను చూపించారు. పోలీస్ అధికారులు తమ విధులు, బాధ్యతలను గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఏఎస్పీ మౌనిక మాట్లాడుతూ, విద్యార్థులకు పోలీస్ వ్యవస్థపై అవగాహన కల్పించడం, పోలీసులకు-ప్రజలకు మధ్య సత్సంబంధాలు పెంపొందించడంలో ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమాలు ఎంతో ఉపకరిస్తాయని తెలిపారు. ప్రజల రక్షణలో పోలీసుల పాత్రను, ముఖ్యంగా అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాలని కోరారు. విద్యార్థులు ఉత్సాహంగా వివిధ విభాగాలను సందర్శించి, తమ సందేహాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు పలు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# భార్య గర్భవతి, భర్త పాముకాటుకు మృతి

**భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 27 (ప్రజాజ్యోతి)**

భార్య ఏడు నెలలా గర్భవతి కాగా, భర్త పొలంలో పాముకాటుకు గురై మృతి చెందిన ఘటనతో భూదాన్ పోచంపల్లిలో విషాదఛాయలు అలుముకున్నాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రానికి చెందిన చెక్క రమేష్ (34) ఈనెల 13న పొలంలో మధ్యాహ్నం పనిచేస్తుండగా పాముకాటు వేయడంతో చికిత్స నిమిత్తం హైదరాబాద్ సన్రైస్ తోపాటు గాంధీ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మృతి చెందడం జరిగింది. ఇతను ఫోటోగ్రాఫర్ గా పని చేస్తూ జీవనం సాగిస్తూ ఉండగా ఇతనికి భార్య ఒక కొడుకు ఉన్నారు. ప్రస్తుతం భార్య గర్భవతిగా ఉండటంతో ఇంటి పెద్దదిక్కును కోల్పోవడంతో అక్కడ రోదనలు మిన్నంటాయి. మండల ఫోటోగ్రాఫర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుడు దోర్నాల గణేష్ మృతదేహానికి నివాళులు అర్పించి పోచంపల్లిలో ఫోటో స్టూడియోలు బంద్ పాటించారు.



# మునిపంపులలో ఆరవ రోజుకు చేరిన ఉచిత కంటివైద్యశిబిరం

**రామన్నపేట అక్టోబర్ 27 ప్రజా జ్యోతి**



మునిపంపులలో గ్రామనికిచెంది న,దేవిరెడ్డిసావిత్రమ్మ కూమారుడు, ఎన్ ఆర్ ఐ, దేవి రెడ్డి వీరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరం సోమవారం ఆరవ రోజుకుచేరుకుంది,ఆపరేషన్లు, ఓపి సేవలు, బాచుపల్లి, తుర్కపల్లి, సూరారం, కుంకుడుపాముల గ్రామ ప్రజలు వినియోగించు కున్నిరు, 170 మందికి అద్దాలు అందజేశారు. 18 మందికి ఆపరేషన్ చేశారు. ఈఉచిత కంటి వైద్య శిబిరానికివిచ్చేసినపేషెంట్లకు మధ్యాహ్నం అల్పాహారం పులిహోర, వాటర్ బాటిల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ తోలుపునూరు చంద్రశేఖర్ మాట్లాడుతూ రేపటితో ఓపి సేవలు కంటి పరీక్షలు ముగియడం జరుగుతుందాని, 30వ తేది వరకు ఆపరేషన్ జరుగుతూ ఉంటాయాని, ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వాలేంటర్లు,బొడ్డుపల్లి వెంకటేశం, గంటపాక శివ, తుర్కపల్లి నరేష్, ఆదిత్య, గిరిబాబు, సందీప్, సాయి, పవన్, అరుణ్, మచ్చ గిరి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సోషల్ మీడియాతో అప్రమత్తంగా ఉండాలి



**వలిగొండ అక్టోబర్ 27(ప్రజాజ్యోతి ప్రతినిధి)**

విద్యార్థులు సోషల్ మీడియాతో అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎస్సై యుగంధర్ రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక గాయత్రి పాఠశాల విద్యార్థులతో మాట్లాడుతూ సోషల్ మీడియాతో, అపరిచిత వ్యక్తులతో పరిచయం చేసుకొని చాటింగులు,మీటింగులతో జీవితాలు నాశనం చేసుకోవద్దని, ఉజ్వల భవిష్యత్ నాశనం చేసుకోవద్దని అన్నారు. విద్యార్థులు తల్లితండ్రుల, గురువుల మాటలు పాటిస్తూ వారిని గౌరవిస్తూ ఉన్నత శిఖరాలకుచేరుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు తప్పవు

## పట్టణ సీఐ శివశంకర్

**కోదాడ టౌన్, అక్టోబర్ 27 (ప్రజా జ్యోతి):**

మైనర్లకు వాహనాలు ఇచ్చిన తల్లిదండ్రులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని, కోదాడ పట్టణ సీఐ శివశంకర్ హెచ్చరించారు. సోమవారం ఆయన ఒక పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ.. మైనర్లకు వాహనాలు ఇవ్వడం, ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకున్న వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు,కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, దానితోపాటు ద్విచక్ర వాహనదారులు హెల్మెట్,కారు డ్రైవ్ చేసేవారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని సూచించారు. ప్రతి ఒక్క వాహనదారుడు ట్రాఫిక్ నియమ నిబంధనను పాటించాలని మండల ప్రజలకు సూచించారు.



# సెల్ పోన్ పోగొట్టుకున్న బాధితులకు సి ఇ ఐ ఆర్ పోర్టల్ వరం లాంటిది

**డిఎస్పీ కె శివరాంరెడ్డి**

**47 సెల్ పోన్ లను ట్రేస్ చేసి, రికవరీ చేసి బాధితులకు అందజేత**

**చాలా వరకు సైబర్ క్రైమ్ మొబైల్స్ ద్వారానే**

**సెల్ఫోన్ చోరీకి గురైతే వెంటనే మొబైల్ నెంబర్ ని బ్లాక్ చేసుకోవాలి**

**సిఐ ఏమి రెడ్డి రాజశేఖర్ రెడ్డి**

**నల్గొండ టౌన్ అక్టోబర్ 27 (ప్రజా జ్యోతి)**

నల్గొండ వన్ టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో మొబైల్ ఫోన్ లు పోగొట్టుకున్న బాధితులు, మీసేవ ఆన్లైన్ ద్వారా చేసుకోగా వచ్చిన ఫిర్యాదులను నల్గొండ వన్ టౌన్ పోలీస్ వారు,ఆట్టి ఫిర్యాదులను సి ఇ ఐ ఆర్ పోర్టల్ ద్వారా ఆన్లైన్ చేసి, 47 సెల్ పోన్ లను ట్రేస్ చేసి, రికవరీ చేసి బాధితులకు నల్గొండ డిఎస్పీ కే శివరాంరెడ్డి చేతుల మీదుగా చేయడం జరిగింది. ఇట్టి సమావేశంలో డిఎస్పీ కె శివరాం రెడ్డి మాట్లాడుతూ.. సెల్ ఫోన్ అనేది ఇప్పుడు ఉన్న కాలంలో మనిషికి ఎంతో అత్యవసర వస్తువులలో ఒకటిగా మారిపోయిందని, నేటి డిజిటల్ యుగంలో చాలా శాతం సైబర్ క్రైమ్ మొబైల్స్ ద్వారానే జరుగుతున్నాయని సెల్ ఫోన్ లకు పటిష్టమైన పాస్వర్డ్ పెట్టుకోవాలని, ఒకవేళ సెల్ఫోన్ చోరీకి గురైతే వెంటనే మొబైల్ నెంబర్ ని బ్లాక్ చేసుకోవాలని, అదేవిధంగా బ్యాంక్ అధికారులు సంప్రదించి డిజిటల్ ట్రాన్స్ఫర్స్ ని బ్లాక్ చేసుకోవాలని సూచించారు. తదుపరి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే, పోలీసు వారు సరైన దర్యాప్తు చేసి పోగొట్టుకున్న ఫోన్ లను రికవరీ చేసి అందచేస్తారని తెలియజేశారు. పోయింది అనుకున్న సెల్ పోన్ పోలీసు వారు అందజేయడంతో బాధితులు అందరు హర్షం వ్యక్తం చేశారు. నల్గొండ డిఎస్పీ కె శివరాం రెడ్డి కి, వన్ టౌన్ సి ఐ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డికి, నల్గొండ వన్ టౌన్ పోలీసులకు అభినందనలు తెలియజేశారు. అనంతరం, నల్గొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో సైబర్ వారియర్ పని చేస్తూ 47 మొబైల్ ఫోన్లను రికవరీ చేసిన కానిస్టేబుల్ కె సత్యనారాయణ ని శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సైదులు, ఏ ఎస్సై లు వెంకట్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో 85 శాతం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

## 41వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ

## రైతులకు 16 కోట్ల రూపాయలు చెల్లించాం

## మొంధా తుఫాన్ దృష్ట్యా రైతులు వరి కోతలు ఆపాలి

## వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి వెల్లడి

**నల్లగొండ, అక్టోబర్ 27( ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి ):**

నల్గొండ జిల్లాలో ఈ వానాకాలం ధాన్యం సేకరణకు సంబంధించి ఇప్పటి వరకు 85శాతం దాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని, దేవరకొండ, చండూరు డివిజన్లలో వరి పంట ఆలస్యంగా కోతకు వస్తుందని, తక్కిన కొనుగోలు కేంద్రాలను త్వరలోనే ప్రారంభిస్తామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. సోమవారం రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి, వ్యవసాయ శాఖ మంత్రులు హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, పౌరసరఫరాలు, వ్యవసాయ, మార్కెటింగ్, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నల్గొండ జిల్లాకు సంబంధించి ధాన్యం సేకరణ వివరాలను జిల్లా కలెక్టర్ తెలియజేస్తూ ఇప్పటివరకు జిల్లాలో 41 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించినట్లు తెలిపారు. మరి కొంత ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉందని, నాణ్యతను, తేమను పూర్తి స్థాయిలో పరిశీలించిన మీదట కొనుగోలు చేస్తున్నామని, ఇప్పటివరకు ధాన్యం అమ్మిన రైతులకు 16 కోట్ల రూపాయలు చెల్లింపులు చేయడం జరిగిందని వెల్లడించారు. మొంథ తుఫాన్ ను దృష్టిలో ఉంచుకొని రానున్న రెండు, మూడు రోజులు వరి కోతలు



చేయవద్దని రైతులకు విజ్ఞప్తి చేయడం జరిగిందని, గత వారమే డివిజన్ల వారిగా హార్వెస్టర్ల యజమానులతో సమావేశం నిర్వహించామన్నారు. పూర్తిగా ఆరబెట్టిన తర్వాత సరైన తేమ శాతంతో కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకురావాలని రైతులకు చెప్తున్నామని తెలిపారు. గోదాముల కొరతను దృష్టిలో ఉంచుకొని ధాన్యాన్ని నిల్వ ఉంచేందుకు నల్గొండ ఎస్ఎల్ బి సి లో ఉన్న బత్తాయి మార్కెట్ ను ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగిందని, అందుకు ప్రభుత్వం అంగీకరించడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. పత్తి కొనుగోళ్ల పై జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 23 పత్తి జిన్నింగ్ మిల్స్ ఉన్నాయని, అందులో 9 ఎల్ 1 కేంద్రాలుగా ఉన్నాయని, మునుగోడు, దేవరకొండ, యాదాద్రి భువనగిరి జిల్లాలోని కొన్ని ప్రాంతాల నుండి పత్తి వస్తుందని, సీసీఐ నిబంధనల ప్రకారం కపాస్ యాప్ లో రైతుల ద్వారా స్లాట్ బుక్ చేయిస్తున్నా మని, రైతులు 8 నుండి 12 శాతం తేమతోనే పత్తిని తీసుకువస్తున్నారని అన్నారు. పత్తి అమ్మకాలు సజావుగా కొనసాగేలా ఇటీవలే సీసీఐ రీజినల్ మేనేజర్ తో సమావేశం నిర్వహించామని తెలిపారు. అలాగే రానున్న రెండు, మూడు రోజులు మొంథ తుఫాను ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర విపత్తు నిర్వహణ బృందం, జాతీయ విపత్తు నిర్వహణ బృందాలను సిద్ధంగా ఉంచడం జరిగిందని తెలిపారు. ప్రతి సీజన్లో ధాన్యం వర్షాలకు తడవడం , నిలువ సామర్థ్యాలు లేకపోవడం వంటి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వీలైనంతగా నిలువ సామర్థ్యాలను పెంచడంతోపాటు, ధాన్యం ఆరబెట్టే యంత్రాలు ఏర్పాటు చేస్తే బాగుంటుందని ఆమె సూచించారు. అంతకు ముందు రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మొంత తుఫాన్ వల్ల ధాన్యం, మొక్కజొన్న, పత్తి రైతులు ఇబ్బందులు పడకుండా చూడాలని, ఈ మేరకు జిల్లా యంత్రాంగాలు పూర్తి అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. తుఫాన్ వల్ల రైతులకు ఎలాంటి నష్టం జరగకూడదని, అన్ని జిల్లాలలో నిర్దేశించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలన్ని ప్రారంభం కావాలని, ఈ రెండు, మూడు రోజులు వర్షాలను దృష్టిలో ఉంచుకొని రైతులు వరి కోతలు లేకుండా ఉండేలా అవగాహన కల్పించాలన్నారు. అన్ని కొనుగోలు కేంద్రాలలో అవసరమైన టార్పాలిన్లు డ్రయ్యర్లు, దాన్యం శుభ్రపరిచే యంత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని, ఎక్కడైనా మౌలిక సదుపాయాలకు ఇబ్బంది ఉంటే తమ దృష్టికి తేవాలని, ధాన్యం సేకరణ సజావుగా నిర్వహించేలా రైతులు ఇబ్బందులు పడకుండా



చూడాలని ఆదేశించారు.రాబోయే 45 రోజులు అప్రమత్తంగా ఉండేలా చూడాలని కోరారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ మొంత తుఫాను కొమరం భీమ్, ములుగు, భూపాలపల్లి, కొత్తగూడెం, సూర్యాపేట జిల్లాలలో తీవ్ర ప్రభావం చూపించనుందని, దీన్ని దృష్టిలో ఉంచుకొని తుఫాను తగ్గేవరకు రైతులు వరి కోతలకు వెళ్లవద్దని చెప్పాలని అన్నారు .కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యాన్ని వెంటనే మిల్లులకు పంపించాలని, రైతులు నష్టపోకుండా చూడాలని ,అలాగే మొక్కజొన్న, పత్తి కొనుగోళ్లు కూడా ఇబ్బందులు లేకుండా నిర్వహించాలని చెప్పారు. ధాన్యంతో పాటు, పత్తి, మొక్కజొన్న తేమ శాతాన్ని జాగ్రత్తగా పరిశీలించాలని, ఇతర రాష్ట్రానికి చెందిన పక్క జిల్లాల నుండి ధాన్యాన్ని అమ్మడానికి వీలు లేకుండా చర్యలు తీసుకోవాలని, ఇందుకుగాను క్రాప్ కటింగ్ ఆధారంగా ఆధార్ లింకుతో పక్కగా అమలు చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిరామకృష్ణారావు పలు సూచనలు చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా నుండి రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, పౌర సరఫరాల అధికారి వెంకటేష్, పౌర సరఫరాల డిఎం గోపికృష్ణ ,మార్కెటింగ్ ఎడి ఛాయాదేవి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, తదితరులు హాజరయ్యారు.



# పోలీస్ శాఖ అధికారులను సన్మానించిన గాలి యాదయ్య




**నార్కట్ పల్లి, అక్టోబర్ 27 ( ప్రజా జ్యోతి )**

: మండల పరిధిలోని నెమ్మని గ్రామానికి చెందిన రిటైర్డ్ ఐఎఫ్ ఎస్ అధికారి గాలి యాదయ్య ఇటీవల గుర్తు తెలియని వ్యక్తులు హౌస్ బ్రేకింగ్ చేసి సుమారు 22 తులాల బంగారం ఆభరణాలు, 80 తులాల వెండి ఆభరణాలు చోరీ చేశారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ తరలించి వారి వద్ద నుండి దొంగిలించబడిన సుమారు 22 తులాల బంగారం ఆభరణాలు, 8 తులాల వెండి స్వాధీనం చేసుకుని కోర్టు ద్వారా త్వరితగదిన గాలి యాదయ్యకు అందజేశారు. నార్కట్పల్లి పోలీస్ స్టేషన్ విచ్చేసి డీఎస్పీ శివరామిరెడ్డి, సిఐ కె నాగరాజు, స్థానిక ఎస్సై డి క్రాంతి కుమార్ ను షాలువలతో సన్మానించి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు తప్పవు

**మునగాల అక్టోబర్ 27 ప్రజా జ్యోతి**



మైనర్లకు వాహనాలు ఇచ్చిన తల్లిదండ్రులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని, మునగాల మండల ఎస్సై ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు. సోమవారం ఆయన ఒక పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ.. మైనర్లకు వాహనాలు ఇవ్వడం, ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకున్న వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు,కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, దానితోపాటు ద్విచక్ర వాహనదారులు హెల్మెట్,కారు డ్రైవ్ చేసేవారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని సూచించారు. ప్రతి ఒక్క వాహనదారుడు ట్రాఫిక్ నియమ నిబంధనను పాటించాలని మండల ప్రజలకు సూచించారు.

# సమాజ శ్రేయస్సుకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి : ఎస్సై తేజం రెడ్డి

**గుండాల అక్టోబర్ 27 (ప్రజా జ్యోతి):**

పోలీసు అమరవీరుల త్యాగనిరతి మదిలో పెట్టుకొని సమాజ శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరం పాటుపడుదామని గుండాల ఎస్సై తేజం రెడ్డి అన్నారు పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాల్లో భాగంగా సోమవారం గుండాల మండల కేంద్రంలోని సాయి బాబా ఆలయం నుండి బస్టాండు వరకు పోలీసు సిబ్బంది సైకిల్ ర్యాలీ నిర్వహించారు. సైకిల్ ర్యాలీని ఎస్సై తేజం రెడ్డి ప్రారంభించారు. ఎస్సై సైకిల్ తొక్కుతూ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ గుండాల ప్రజలు మంచి మనసున్న వారని, శాంతి భద్రతల విషయంలో సమన్వయం పాటిస్తూ మండల కేంద్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించేందుకు పోలీసు శాఖకు ప్రజల సహకారం ఎంతో గొప్పది అన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ నరేష్ సత్యనారాయణ సైదులు ఎల్లారెడ్డి వేంకన్న సిబ్బంది పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాలకు ముస్తాబు అవుతున్న మత్స్యగిరి ఆలయం

**వలిగొండ అక్టోబర్ 27(ప్రజాజ్యోతి ప్రతినిధి)**

మండలంలోని వెంకటాపురంలోగల శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ఈ నెల 31వ తేదీ నుండి నవంబర్ 5 వ తేదీ వరకు నిర్వహించనున్న వార్షిక బ్రహ్మోత్సవాలకు ఆలయం, మండపాలు, ఆలయ ప్రాంగణం అంతా రంగులతో, విద్యుత్ దీపాలతో అలంకరి%శీ%చే పనిలో అధికారులు నిమగ్నం అయ్యారు. స్వామివారి కల్యాణానికి వచ్చే భక్తులకు వసతులు ఏర్పాటుచేస్తున్నట్లు ఆలయ కార్యనిర్వాహణ అధికారి మోహన బాబు, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ కొమ్మారెడ్డి నరేష్ కుమార్ రెడ్డి తెలిపారు.నవంబర్ 3 న నిర్వహించే స్వామివారి కల్యాణానికి ప్రముకులు హాజరవుతారని వారు తెలిపారు.



# కార్తీక సోమవారం యాతవకిల్ల శివాలయానికి పోటెత్తిన జనం

**మఠంపల్లి అక్టోబర్ 27(ప్రజాజ్యోతి)**





మఠంపల్లి మండల కేంద్రంలోని యాతావకిల్ల గ్రామంలో వేంచేసి ఉన్న పురాతన శివాలయానికి మొదటి కార్తీక సోమవారం సందర్భంగా భక్తులు పోటెత్తారు.భగవంతుడైనా బోళా శంకరుడికి కార్తిక అత్యంత ప్రీతికరమైన రోజు,సోమ అంటే ఉమాసమేతుడు అని అర్థం అంటే పార్వతీ సమేత మహాదేవుడు అందుకే ఈరోజు చేసే పూజలు ఉపవాసాలు అత్యంత శుభప్రదమైనవిగా భావిస్తారు. కార్తీక సోమవారం కార్తీక మాసం హిందూ క్యాలెండర్ గుర్తించబడినది. అందుకనే ఈ నెలలో ప్రతిరోజు ఒక పర్వదినంగా పరిగణించబడుతుంది.ఈ సందర్భంగా భక్తులకు పాల్వాయ్ శివయ్య స్వరాజ్యం దంపతులు మరియు వారి కుటుంబ సభ్యులు సొంత ఖర్చులతో  అన్నదానం చేశారు.

# లక్కీడ్రా ద్వారా పారదర్శకంగా మద్యం దుకాణాల ఎంపిక

**సూర్యాపేట జిల్లాలో 93 షాపులు లక్కీ డ్రా ద్వారా ఎంపిక**

**93 మద్యం దుకాణాలకు 2771 టెండర్ల దాఖలు**

**ప్రభుత్వ నిబంధనల ప్రకారమే మద్యం దుకాణాలు నిర్వహించాలి**

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**సూర్యాపేట కలెక్టరేట్,అక్టోబర్ 27(ప్రజాజ్యోతి)**




:రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సూర్యాపేట జిల్లాలో లక్కీ డ్రా ద్వారా మద్యం దుకాణాలను  పారదర్శకంగా ఎంపిక చేసినట్లు జిల్లా కలెక్టర్ తేజస్  నంద్ లాల్ పవార్ తెలిపారు.సోమవారం కలెక్టరేట్ లో లక్కీ డ్రా ద్వారా మద్యం దుకాణాల ఎంపిక కార్యక్రమాన్ని




నిర్వహించారు.లక్కీ డ్రా అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మద్యం దుకాణాల ఎంపికను లక్కీ డ్రా పారదర్శకంగా నిర్వహించామని స్పష్టం చేశారు.2025-27 సంవత్సరానికి సంబంధించి  జిల్లాలో మొత్తం 93 దుకాణాలు ఉన్నాయని, వాటిలో గౌడ్లకు 27 షాపులు, ఎస్సీలకు 10 షాప్స్, ఎస్టీలకు చెందిన 3 షాప్ లను రిజర్వేషన్ ప్రకారం కేటాయించామని వెల్లడించారు.సెప్టెంబర్ 26న టెండర్ నోటిఫికేషన్, అప్లికేషన్ల స్వీకరణ మొదలుపెట్టామని, దరఖాస్తులు అక్టోబర్ 23 వరకు స్వీకరించామని తెలిపారు. మొత్తం 2771 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు.లక్కీ డ్రా లో మద్యం షాపులు పొందిన వారు డిసెంబర్ 1వ తేదీ నుండి నూతన లైసెన్సులతో మద్యం దుకాణాలు నిర్వహించవచ్చని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం దుకాణాలు నిర్వహించాలని ఆదేశించారు.మద్యం షాపులు పొందిన వారు నిర్దేశించిన సమయంలోగా లైసెన్స్ ఫీజు చెల్లించాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ కె.నరసింహ,జిల్లా ఎక్సైజ్ అధికారి లక్ష్మానాయక్, ఎక్సైజ్ సిఐలు మల్లయ్య, శంకర్, నాగార్జున రెడ్డి, రజిత, స్టీఫెన్ సన్, ఎస్ఐలు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలమర్రి శివాలయాలను దర్శించుకున్న పరకాల మాజీ ఎమ్మెల్యే సతీమణి చల్లా జ్యోతి ధర్మారెడ్డి



**సూర్యాపేట రూరల్,అక్టోబర్ 27(ప్రజాజ్యోతి):**

మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి శివాలయాలను కార్తీకమాసం మొదటి సోమవారం సందర్భంగా పరకాల మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి సతీమణి జ్యోతి ధర్మారెడ్డి స్వామి వారిని దర్శించుకున్నారు. త్రికుటాలయంలో స్వామివారికి పంచామృతాలతో అభిషేకం చేసి నామేశ్వర, ఎరకేశ్వర స్వామి దేవాలయాలలో పూజలు చేశారు. ఉసిరి చెట్టు క్రింద కార్తీక దీపాలు వెలిగించి అర్చకులకు దీపదానం చేశారు.ఆమె వెంట మాలతి,రేణుక ఉన్నారు.

# విద్యార్థి మిస్సింగ్... కేసు నమోదు

**చౌటుప్పల్, అక్టోబర్ 27 ( ప్రజా జ్యోతి )**

: చౌటుప్పల్ పట్టణంలోని హనుమాన్ నగర్ కు చెందిన సాముల జ్యోతి చంద్రమౌళి కుమారుడు సాముల అజయ్ కుమార్ (14) కనిపించకుండా పోయినట్లుగా తల్లి జ్యోతి చంద్రమౌళి సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. అజయ్ కుమార్ పాఠశాలకు వెళ్లకుండా, చదువుకోకుండా ఖాళీగా తిరిగేవాడని, ఈనెల 18వ తేదీన ఉదయం 8:30 గంటల సమయంలో ఆమె కిరణ షాపు లో డ్యూటీ కి వెళ్ళింది, అప్పుడు ఇంట్లోనే ఉన్న అజయ్ కుమార్ ఆమె డ్యూటీ ముగించుకొని సాయంత్రం ఏడు గంటల ప్రాంతంలో ఇంటికి వెళ్లగా వాళ్ళ కొడుకు ఇంట్లో కనిపించలేదు, చుట్టుపక్కల బంధువుల ఇండ్లలో వెతకగా ఆమె కుమారుని ఆచూకీ లభించలేదు, ఎన్ని రోజులు వెతికినా ఆచూకీ తెలియకపోవడంతో ఈ రోజు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అజయ్ కుమార్ ఎత్తు 3.5, చామన ఛాయా కలదు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లుగా ఇన్స్పెక్టర్ మన్మథ కుమార్ తెలిపారు. బాలుడి ఆచూకీ తెలిసినవారు పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.



# ప్రజలకు ఇబ్బందులు లేకుండా అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణ పనులు చేయాలి

## మున్సిపల్ కమిషనర్ సిహెచ్.హన్మంతరెడ్డి

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 27(ప్రజాజ్యోతి):**



సూర్యాపేట పట్టణంలో పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణం పనులను ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా మున్సిపల్ అధికారులు,సిబ్బంది సహకారంతో పనులు చేయాలని మున్సిపల్ కమిషనర్ సిహెచ్.హన్మంత రెడ్డి అన్నారు.సోమవారం మున్సిపల్ కౌన్సిల్ హాల్ లో కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ఇప్పటి వరకు తవ్విన ప్రాంతాలలో గ్రావెల్ డస్ట్ పోసి లెవలింగ్ చేయాలని అన్నారు.ఇక ముందు రోడ్డు మధ్యలో తవ్వేటప్పుడు మంచి నీటి పైపు లైన్ డ్యామేజ్ కాకుండా ఏజెన్సీ వారు కో ఆర్డినేషన్ చేసుకోవాలని అన్నారు.ఇప్పటి వరకు డ్యామేజ్ చేసిన నీటి సరఫరా పైపు లైన్ ,జంక్షన్ పనులను,మ్యాన్ హోల్ పనులను వెంటనే పూర్తి చేయాలని పేర్కొన్నారు.పట్టణ ప్రజలు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు సహకరించి త్వరితగతిన పనులను పూర్తి చేయాలన్నారు.పట్టణంలో నిర్మాణం చేస్తున్న వాటర్ ట్యాంక్ ల నిర్మాణం,పైపు లైన్ పనులను పూర్తి చేయాలన్నారు,ఈ సమావేశంలో మున్సిపల్ ఈఈ ఎం.కిరణ్, డిఈలు సత్యారావు,రమాదేవి, ఏఈలు బండి అనిల్,తిరుమలయ్య, ఎస్ఎస్ఆర్.ప్రసాద్ ,రంజిత్ , సయ్యద్ సమ్మి, ఏజెన్సీ సిబ్బంది శివ,అనిల్ కుమార్,జీవన్, మున్సిపల్ లైన్ మెన్స్ తదితరులు పాల్గొన్నారు.

# యువజన సమ్మేళనాన్ని జయప్రదం చేయాలి




**వలిగొండ అక్టోబర్ 27(ప్రజాజ్యోతి ప్రతినిధి)**

నవంబర్ 2వ తేదీన మండల కేంద్రంలో నిర్వహించనున్న యువజన సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి అన్నారు. సోమవారం స్థానిక మండల పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిపిఎం పార్టీ లోని 35 సంవత్సరాల లోపు యువతి యువకుల మండల స్థాయి యువజన సమ్మేళనాన్ని నవంబర్ 2వ తేదీన నిర్వహించడం జరుగుతుందని, ఈ సమ్మేళనానికి రాష్ట్ర స్థాయి నాయకులు హాజరవుతారని అన్నారు. కేంద్ర రాష్ట్ర పాలకులు ఎన్నికల్లో యువతీ యువకులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వారిని కులం మతం పేర్లతో ఐక్యం కాకుండా విచ్ఛిన్నం చేస్తూ వారిపై చెడు వ్యసనాలు, మద్యం మత్తులో ముంచి కాలం గడుపుతున్నారని విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గణపతి రెడ్డి, మెరుగు వెంకటేశం,కూర శ్రీనివాస్,వాకిటి వెంకటరెడ్డి,చీర్క శ్రీశైలం రెడ్డి, కవిడే సురేష్, బూడిద మణెమ్మ, పలుసం స్వామి,మారబోయిన నరసింహ,చేగురి నగేష్ తదితరులు పాల్గొన్నారు

# మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు తప్పవు

## కోదాడ రూరల్ ఎస్సై గోపాల్ రెడ్డి

**కోదాడ రూరల్, అక్టోబర్ 27 (ప్రజా జ్యోతి):**

మైనర్లకు వాహనాలు ఇచ్చిన తల్లిదండ్రులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని, కోదాడ రూరల్ ఎస్సై గోపాల్ రెడ్డి హెచ్చరించారు. సోమవారం ఆయన ఒక పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ.. మైనర్లకు వాహనాలు ఇవ్వడం, ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకున్న వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు,కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, దానితోపాటు ద్విచక్ర వాహనదారులు హెల్మెట్,కారు డ్రైవ్ చేసేవారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని సూచించారు. ప్రతి ఒక్క వాహనదారుడు ట్రాఫిక్ నియమ నిబంధనను పాటించాలని మండల ప్రజలకు సూచించారు.



# ఘనంగా పోలీస్ అమరవీరుల వారోత్సవాలు.. సైకిల్ ర్యాలీ

**చౌటుప్పల్, అక్టోబర్ 27 ( ప్రజా జ్యోతి ) :**

పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ నిర్వహిస్తున్న వారోత్సవాలలో భాగంగా సోమవారం చౌటుప్పల్ డివిజన్ కేంద్రంలో ఏసీపీ పటోళ్ల మధుసూదన్ రెడ్డి పర్యవేక్షణలో ఇన్స్పెక్టర్ మన్మథ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు పెద్ద ఎత్తున సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ మన్మథ కుమార్ మాట్లాడుతూ చట్టాలు, పోలీసుల విధుల పట్ల ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. చట్టం అందరికీ



సమానమేనని, ఎవరు కూడా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడవద్దని, చట్టానికి వ్యతిరేకంగా వ్యవహరించే వారిపై చట్టరీత్య కట్టిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు కె యాదగిరి, డి నర్సిరెడ్డి, కె ఉపేందర్ రెడ్డి, అజయ్ భార్గవ్, సి.హెచ్ రమేష్, ఎస్ కృష్ణమల్, ఏఎస్ఐ లు జానయ్య, కరుణాకర్ తో పాటు పెద్ద ఎత్తున పోలీసులు, వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పోలే డేవిడ్

**నిడమనూరు, అక్టోబర్ 27(ప్రజాజ్యోతి):**

నిడమనూరు బీఆర్ఎస్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పోలే డేవిడ్ సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు మాజీ మంత్రి జానారెడ్డి, ఎమ్మెల్యే జయ వీర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై సొంతగూటికి చేరుతున్నామన్నారు. ఈ సందర్భంగా వారు పార్టీలో చేరిన వారికి జానారెడ్డి సాదరంగా స్వాగతం పలికారు. –కాంగ్రెస్ పార్టీ లో చేరిన వారు మాజీ ఉపసర్పంచ్ ముదిగండ్ల నాగయ్య ,చింతమల్ల పాండు రంగయ్య ఉపసర్పంచ్,వార్డు మెంబర్లు, వివిధ గ్రామాలలో నుండి తన అనుచరులతో కలిసి ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి,పార్టీలో చేరారు



# నవీన్ యాదవ్ గెలుపు కోసం ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి ప్రచారం

**హాలియా,అక్టోబర్27(ప్రజా జ్యోతి)**

జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి సోమవారం సాయంత్రం యూసఫ్ గూడ డివిజన్ లో పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటింటికి ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి అని అన్నారు.మూడు సార్లు బీఆర్ఎస్ ఎమ్మెల్యే గెలిచిన అభివృద్ధి జరగలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి అని అన్నారు. అందుకే పేదలకు ఉచితంగా సన్న బియ్యం,ఉచిత రవాణా,ఉచిత విద్యుత్,రూ.500 కే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశామని తెలిపారు.జూబ్లీహిల్స్ అభివృద్ధికి నవీన్ యాదవ్ గెలుపు చాలా అవసరం అని చెప్పారు.నవంబర్ 11 న జరిగే జూబ్లీహిల్స్ బైపోల్ ఎలక్షన్ లో చేతి గుర్తు పై ఓటు వేసి నవీన్ యాదవ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

